క్లుప్తంగా

శుభాకాంక్షలు



డీజీపీ శివధర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న పారిజాత, నర్సింహారెడ్డి దంపతులు

బడంగ్‌పేట్: రాష్ట్ర డీజీపీగా బాధ్యతలు చేపట్టిన బత్తుల శివధర్‌రెడ్డిని శనివారం లక్డీకపూల్‌లోని డీజీపీ కార్యాలయంలో బడంగ్‌పేట్ మాజీ మేయర్ చిగురింత పారిజాత, నర్సింహారెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలి



మాట్లాడుతున్న నాయకులు

కందుకూరు: స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు పోటీ చేసి సత్తా చాటాలని సీపీఎం మండల కార్యదర్శి బుట్టి బాల్‌రాజ్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో కామ్రేడ్ నోముల నర్సింహ అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు ఈ నెల 9న నామినేషన్లు ప్రారంభం కానున్నాయని, పార్టీ తరపున పోటీ చేసేలా శ్రేణులను సమాయత్తం చేయాలన్నారు. వార్డు సభ్యుడి మొదలు సర్పంచ్ స్థానాల్లో పోటీ చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు సాతరి కృష్ణ, రావిచెట్టు చందు, గౌర శ్రీశైలం పాల్గొన్నారు.

ఘనంగా జెడ్పీటీసీ మాజీ సభ్యుడి జన్మదిన వేడుకలు



జంగారెడ్డికి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్

కందుకూరు: కందుకూరు జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బొక్క జంగారెడ్డి పుట్టినరోజు వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు ఆయనతో కేక్‌కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఎస్.వెంకట్ రామ్‌రెడ్డి, పాండుగౌడ్, రాంచంద్రారెడ్డి, వీరారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాగృతి నియోజకవర్గ ఇన్‌చార్జిగా సత్యనారాయణ



కందుకూరు: తెలంగాణ జాగృతి మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జిగా మండల పరిధిలోని బైరాగిగూడకు చెందిన అందుగుల సత్యనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం జాగృతి అధ్యక్షురాలు కవిత ఆయనకు నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి పదవి రావడానికి కారణమైన కవితతో పాటు జాగృతి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగారెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పేదల పక్షాన నిలబడి పోరాటం చేయడానికి తన శాయశక్తులా కృషి చేస్తానని స్పష్టం చేశారు.

వెంకట పతంజలికి దసరా పురస్కారం

నాగోలు: ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఆచార్య తాడేపల్లి వెంకట పతంజలి చేసిన అనేక ఆధ్యాత్మిక ప్రసంగాలు ఎంతో మందిని కదిలించాయని కొమ్మరాజు ఫౌండేషన్ అధ్యక్షులు డా./జ్ఞానకుమార్ అన్నారు. శనివారం కొత్తపేట డివిజన్ కొమ్మరాజు ఫౌండేషన్, న్యూ నాగోలు సీనియర్ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో ఆచార్య తాడేపల్లి వెంకట పతంజలికి దసరా పురస్కారం అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా జ్ఞానకుమార్ మాట్లాడుతూ.. తాడేపల్లి పతంజలి అసోసియేట్ ప్రొఫెసర్ గ్రేడ్‌లో పదవీ విరమణ చేసిన అనేక ఆధ్యాత్మిక ప్రసంగాలు వివిధ టీవీ చానల్స్‌లో వస్తున్నాయన్నారు. అంతర్యామి అలిసితి సొలసితి అన్న ఒక్క అన్నమయ్య కీర్తన చేసిన పతంజలి ప్రేక్షకులను మంత్రం ముగ్ధుల్ని చేశారు. అన్నమయ్య రాసిన 32000 కీర్తనలలో 15195 మటుకే ప్రస్తుతం లభిస్తున్నాయని ఇటీవల ప్రచురించిన అన్నమయ్య పద పుష్కరిణీ అన్న పుస్తకంలో 111కీర్తనలకు వ్యాఖ్యానం రాశారన్నారు.

అయోమయం!



ఎన్నికల షెడ్యూల్ వచ్చినా తొలగని టెన్షన్

- 8న వచ్చే కోర్టు తీర్పుపైనే అందరి దృష్టి
- ఉత్కంఠగా ఎదురుచూస్తున్న ఆశావహులు

షాబాద్: స్థానిక ఎన్నికలపై ఆశావహుల్లో అనిశ్చితి నెలకొంది. ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసినప్పటికీ, స్థానిక పదవుల కోసం ఏడాదిన్నరగా ఎదురుచూస్తున్న వారిలో ఉత్సాహం కనిపించడం లేదు. రాజ్యాంగపరమైన సమస్యలతో ముడిపడిన ఈ పరిస్థితిలో ఎన్నికలు జరుగుతాయా లేదా, జరిగితే ప్రస్తుత రిజర్వేషన్ల ప్రకారమా లేక పాత విధానంతోనా అన్న చర్చ జరుగుతోంది. రిజర్వేషన్లు అనుకూలంగా వచ్చినప్పటికీ ఆశావహులు ధైర్యంగా అడుగులు వేయడం లేదు. కోర్టు తీర్పు వరకు వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ విషయంపై స్పష్టత కోసం మరో మూడు రోజులు ఆగాల్సిందే. అనుకూల ఫలితాలు వచ్చినవారు కూడా తదుపరి అడుగులు ఎలా వేయాలో తెలియక గందరగోళంలో పడ్డారు.

తీర్పు ప్రతికూలమైతే..

మండలంలో 1 జెడ్పీటీసీ స్థానం, 15 ఎంపీటీసీ స్థానాలు, 41 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. పార్టీ గుర్తులపై జరిగే జెడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్‌ఎస్, బీజేపీల నుంచి అభ్యర్థులు పోటీ పడే అవకాశం ఉంది. వీరితో పాటు స్వతంత్రులు కూడా బరిలోకి దిగే అవకాశం ఉంది. ఒక్కో స్థానానికి కనీసం పది మంది అభ్యర్థులు పోటీలో ఉండనున్నారు. పార్టీ గుర్తులకు అతీతంగా జరిగే సర్పంచ్ స్థానాలకు ముగ్గురు నుంచి నలుగురు చొప్పున సుమారు 165 మంది పోటీచేసే అవకాశం ఉంది.

మరో నాలుగు రోజులు..

స్థానిక సంస్థల ఎన్నికలు ఏడాది కాలంగా వాయిదా పడుతూ ఎట్టకేలకు షెడ్యూల్ వచ్చేసింది. అన్నీ సవ్యంగా జరిగితే మొదటి దశ నామినేషన్లు మరో నాలుగు రోజుల్లో ప్రారంభమవుతాయి. రిజర్వేషన్ల అంశం కోర్టు పరిధిలో ఉండటంతో ఆశావహులు అక్టోబర్ 8 వరకు వేచి ఉండాలి. ఈ పరిస్థితిలో ముందుకు అడుగేయడమే సరైనదని కొందరు భావిస్తున్నారు. ఖర్చుల విషయంలో కూడా జాగ్రత్తగా ఉంటున్నారు. ఇప్పటి నుంచి పెట్టుబడి పెడితే, పరిస్థితి ప్రతికూలమైతే నష్టపోతామని కొందరు భావిస్తున్నారు.

వైభవంగా అమ్మవారి నిమజ్జనోత్సవం



కందుకూరు: కొత్తూర్‌లో అమ్మవారి ముక్కుపుడక దక్కించుకున్న భక్తుడిని సన్మానిస్తున్న నిర్వాహకులు



కందుకూరు: కందుకూరులో అమ్మవారిని నిమజ్జనం చేస్తున్న నిర్వాహకులు



మహేశ్వరం: రాఘవేందర్‌రెడ్డికి లడ్డూ, యంత్రం అందిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

మహేశ్వరం: నవరాత్రులు పూజలందుకున్న దుర్గామాత విగ్రహాలను ఆయా గ్రామాల్లో నిమజ్జనానికి తరలించారు. మండల పరిధిలోని మన్సాన్‌పల్లిలో శుక్రవారం రాత్రి నిర్వహించిన అమ్మవారి యంత్రం, లడ్డూ వేలంలో గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ మండల యువ నాయకుడు మర్యాద రాఘవేందర్ రెడ్డి రూ.3.79 లక్షలకు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డిని దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం అమ్మవారి నిమజ్జన శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు.

కందుకూరులో..

కందుకూరు: కందుకూరులో అమ్మవారి నిమజ్జనోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వేలంలో అమ్మవారి ముక్కుపుడకను నిమ్మ రాంరెడ్డి దక్కించుకున్నారు. పట్టు చీరను సునీల్‌రెడ్డి కైవసం చేసుకున్నాడు. కొత్తూర్‌లో ప్రగతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిమజ్జనోత్సవాన్ని నిర్వహించారు. అంతకుముందు అమ్మవారి ముక్కుపుడకకు లక్కీడ్రా తీయగా ఆలూరు గణేష్, రూ.76 వేలకు అమ్మవారి చీరలను కాసోజు రాములుచారి దక్కించుకున్నారు.

లౌకిక ప్రజాస్వామ్య శక్తులతో కలిసి పోటీ

సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి జంగయ్య

శంషాబాద్: స్థానిక సంస్థలకు త్వరలో జరగనున్న ఎన్నికల్లో లౌకిక ప్రజాస్వామ్య శక్తులతో కలిసి పోటీ చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య అన్నారు. శనివారం పట్టణంలోని ఓ హోటల్‌లో సీపీఐ జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మతతత్వ శక్తులను ఓడించడమే ప్రధాన అజెండాగా తమ కార్యాచరణ ఉంటుందన్నారు. ప్రజాసమస్యలపై నిరంతర పోరాటాలు చేస్తున్న సీపీఐకి గ్రామాల్లో మంచి ఆదరణ ఉంటుందన్నారు. పోరాటాలే అస్త్రంగా చేసుకుని ప్రజాసమస్యల పరిష్కారంలో సీపీఐ ముందు వరసలో ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింగ్‌రావు, పానుగంటి పర్వతాలు, రామస్వామి, యాదయ్య, జంగయ్య, రామకృష్ణ, సత్యనారాయణ, పల్గాటి యాదయ్య, నర్రగిరి తదితరులు పాల్గొన్నారు.

బస్ షెల్టర్లు నిర్మించాలి



మాట్లాడుతున్న కీసరి నర్సిరెడ్డి

ఎల్‌బీనగర్: ఎల్‌బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు జాతీయ రహదారి విస్తరణలో భాగంగా గతంలో ఉన్న బస్ షెల్టర్లను తొలగించడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని ఎల్‌బీనగర్ సర్కిల్ సీపీఎం కార్యదర్శి కీసరి నర్సిరెడ్డి అన్నారు. శనివారం ఎల్‌బీనగర్ సర్కిల్ సీపీఎం పార్టీ కార్యకర్తల సమవేశంలో ఆయన మాట్లాడారు. విజయవాడ జాతీయ రహదారి విస్తరణలో భాగంగా బస్ షెల్టర్లు లేని ప్రాంతంలో వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు.రోడ్డు విస్తరణ పనులలో తీవ్ర జాప్యంతో ప్రయాణికులు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఈ జాతీయ రహదారి నిత్యం రద్దీగా ఉండడంతో రోడ్డు దాటే క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నారని తెలిపారు. రద్దీగా ఉండే జంక్షన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను నిర్మించాలని కోరారు. ఈ సమావేశంలో గణేష్‌గౌడ్, నరహరి, భిక్షపతి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్, గంగుల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



ఆలయ చైర్మన్‌కు విరాళం అందజేస్తున్న ఆర్ల యాదయ్యయాదవ్

దేవాలయ కమిటీ చైర్మన్ నారందినేశ్‌రెడ్డి

షాద్‌నగర్‌రూరల్: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆంజనేయస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ నారందినేశ్‌రెడ్డి అన్నారు. శనివారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోగల ఎలికట్ట శివమారుతీ రామాలయంలో దూప, దీప నైవేద్యం ఖర్చుల నిమిత్తం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఆర్ల యాదయ్యయాదవ్ రూ.11వేల విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా నారందినేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ దైవ మార్గాన్ని ఎంచుకొని ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం దాతను ఆయన అభినందించారు. కార్యక్రమంలో అంబ భవానీమాత దేవాలయ కమిటీ చైర్మన్ ముత్యాలరాజు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు కావలి శ్రీశైలం, సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ చంద్రయ్య, మాజీ వార్డు సభ్యులు నారం శ్రీపాదరెడ్డి, బుడ్డ నర్సింహ, నాయకులు సంజీవయాదవ్, పెంటారెడ్డి, శివ, సురేందర్, యాదగిరి, మహేశ్‌యాదవ్, లక్ష్మయ్యయాదవ్, నరేశ్ యాదవ్, యాదయ్య, ఆంజనేయులుగౌడ్, సురేష్ యాదవ్, నారాయణ, రాజేశ్‌గౌడ్, పాల్గొన్నారు.

7న వీరాంజనేయస్వామి ఆలయంలో తైబజార్ వేలం

మహేశ్వరం: మండల పరిధిలోని ఘట్టుపల్లి శ్రీ వీరాంజనేయస్వామి దేవస్థానంలో దేవాదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో ఈ నెల 7వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ శ్రీనివాస్ రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. టెంకాయలు-పూజా సామగ్రి, పూలకు సంబంధించిన వేలం పాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనేవారు ముందుగా డిపాజిట్ చేయాలన్నారు. ఆసక్తి కలిగిన వారు పాల్గొనాలని, పూర్తి వివరాలకు దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బందిని సంప్రదించాలన్నారు.

క్రీడలతో మానసిక వికాసం

కడ్తాల్: క్రీడలతో శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక వికాసం పెంపొందుతుందని వీఆర్3 కన్స్‌ట్రక్షన్ అండర్ డెవలపర్ సాయికుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో క్రీడాకారులకు ఆయన స్పోర్ట్స్ జెర్సీని అందజేసి మాట్లాడారు. గ్రామీణ క్రీడాకారులను స్వచ్ఛంద సంస్థలు, నాయకులు ప్రోత్సహించి, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలని సూచించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మండల గౌరవ అధ్యక్షుడు వరికుప్పల రాజు, క్రీడాకారులు చేగూరి మహేశ్, రవి, మహేందర్, సన్ని అనిల్, మణికంఠ, మహేశ్, సందీప్, శేఖర్, రాజు, అఖిల్, కిరణ్ తదితరులు ఉన్నారు.

ఉన్నత విద్యతో ఉజ్వల భవిష్యత్తు

కడ్తాల్: ఉన్నత విద్యతో భవిష్యత్తు ఉజ్వలమయమవుతుందని పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండల పరిధి మైసిగండి మురళీనాయక్.. ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఎలక్ట్రానిక్స్‌లో పీహెచ్‌డీ పూర్తి చేసి, ఇటీవల పట్టా అందుకున్నారు. ఈ సందర్భంగా శనివారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మురళిని పలువురితో కలిసి ఆయన సన్మానించి, అభినందించి మాట్లాడారు. మైసిగండిలో తొలిసారిగా పీహెచ్‌డీ సాధించిన వ్యక్తిగా మురళీ నిలిచారని, ఆయనను విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దుద్యానాయక్, నాయకులు జవహర్‌లాల్, హీరాసింగ్, పాండు, తులసీరాం, తారాసింగ్, రాము, శేఖర్, శివ, శంకర్‌గౌడ్, అశోక్‌నాయక్ తదితరులు ఉన్నారు.

రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్ మార్చండి

ఆమనగల్లు: రీజనల్ రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్‌ను మార్చి, పాత అలైన్‌మెంట్‌ను కొనసాగించాలని సీపీఎం నాయకుడు కానుగుల వెంకటయ్య డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల పోరాట కమిటీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతులను సంప్రదించకుండా, గ్రామసభలు నిర్వహించకుండా రోడ్డు అలైన్‌మెంట్‌ను ప్రభుత్వం ఎలా ప్రకటించిందని ఆరోపించారు. ట్రిపుల్‌ఆర్ పేరుతో భూములను బలవంతంగా లాక్కుంటుందని విమర్శించారు. ట్రిపుల్ ఆర్‌తో పాటు రైల్వేలైన్ నిర్మాణానికి భూసేకరణ జరుగుతున్నాయన్న వార్తలు వస్తున్నాయని, దీనిపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని కోరారు. భూములు కోల్పోతున్న వారికి మార్కెట్‌ధరకు మూడింతలు పరిహారం అందించాలన్నారు. ప్రస్తుత అలైన్‌మెంట్ మార్చి పాత అలైన్‌మెంట్‌ను కొనసాగించాలని కోరారు. అలైన్‌మెంట్‌కు వ్యతిరేకంగా ఈ నెల 6న నిర్వహించే ధర్నాలో భూ నిర్వాసితులు అధిక సంఖ్యలో పిలుపునిచ్చారు. నాయకులు పరమేశ్, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

నియామకం



బొల్లు కుమార్‌యాదవ్‌కు నియామకపత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్

మహేశ్వరం: మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ కో-ఆర్డినేటర్‌గా సుభాన్‌పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొల్లు కుమార్‌యాదవ్ నియమితులయ్యారు. శనివారం తుక్కుగూడలోని క్యాంపు కార్యాలయంలో ఆయనకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్లార్ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తామన్నారు. బీసీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. మండలంలో ప్రతి గ్రామంలో పర్యటించి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కరికి తెలియజేసి కాంగ్రెస్ పార్టీపై ఆకర్శితులను చేస్తామన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం తన వంతు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు కాకి ఈశ్వర్‌ముదిరాజ్, ఎస్టీ సెల్ మండల మాజీ అధ్యక్షుడు నేనావత్ రాజునాయక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

దుండగులను అరెస్ట్ చేయాలి



దేవాలయాన్ని సందర్శించిన సామ రంగారెడ్డి

హస్తినాపురం: హస్తినాపురం డివిజన్ పరిధి నందనవనం కాలనీలో ఏర్పాటు చేసిన కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయంలో విగ్రహాన్ని తొలగించిన దుండగులను అరెస్ట్ చేయాలని ఎల్‌బీనగర్ నియోజకవర్గం బీజేపీ ఇన్‌చార్జి సామ రంగారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఆయన కన్యకాపరమేశ్వరి దేవాలయాన్ని సందర్శించిన అనంతరం మాట్లాడారు. దేశ వ్యాప్తంగా ప్రజలు దసరా పండుగ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ అమ్మవారి ఆశీర్వాదం పొందుతున్న సమయంలో నందనవనంలో ఇలాంటి దుర్మార్గమైన చర్య జరగడం హిందూ భావాలను దెబ్బ తీయడమేనని రంగారెడ్డి అన్నారు. ఇటీవల భాగ్యనగరంలో దేవాలయాలపై దాడులు, విగ్రహాల అపవిత్రతకు భంగం వాటిల్లుతుందని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్, గజ్జల రాజుగౌడ్ గౌని వెంకటేశ్‌గౌడ్, కాటన్ శేఖర్‌గౌడ్, పాశం జీవన్‌రెడ్డి, చంద్రకాంత్, శ్రీకాంత్‌గౌడ్, మల్లేశ్‌యాదవ్, రాజు ముదిరాజ్, అంజి ముదిరాజ్, శ్రీనివాస్‌యాదవ్, సుదీర్, స్వరూప, లక్ష్మీ పాల్గొన్నారు.

బీసీల చైతన్యమే లక్ష్యం



నరహరిని సన్మానిస్తున్న కటకం నర్సింగ్‌రావు

నాగోలు: బీసీల చైతన్యమే లక్ష్యమని మన ఆలోచన సాధన సమితి(మాస్) వ్యవస్థాపక అధ్యక్షులు కటకం నర్సింగ్‌రావు అన్నారు. మధ్యప్రదేశ్‌కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి, పబ్లిక్ సెక్రటరీ పరికిపండ్ల నరహరి శుక్రవారం రాత్రి నాగోలులో కటకం నర్సింగ్‌రావు నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బీసీ చైతన్యం, బహుజన ఏకతపై చర్చించారు. తాను చేసే ప్రతి కార్యక్రమానికి మీ సహకారం కావాలని కటకం నర్సింగ్‌రావు కోరగా పరకిపండ్ల నరహరి సానుకూలంగా స్పందించారు. సీనియర్ ఐఏఎస్ అధికారిగా దేశంలోనే ప్రధాన నగరమైన మధ్యప్రదేశ్‌లో విధులు నిర్వర్తిస్తూ బీసీ ఉద్యమానికి సహకారం అందించడం అభినందనీయమని కటకం నర్సింగ్‌రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపూర బ్రహ్మయ్య, నరహరి, నక్క కాశీనాథ్, మహంకాళి శివుడు, మారోజు రాజు, కస్తూరి అశోక్, ఋషి పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



గణేష్‌ను సన్మానిస్తున్న భరత్‌కుమార్

మలక్‌పేట: తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా యువత పని చేయాలని బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు గణేష్ కుండే అన్నారు. మూసారంబాగ్ డివిజన్‌లో శనివారం ఆయన పర్యటిస్తూ మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు ఎండగట్టి ప్రజలను చైతన్య పర్చాలన్నారు. ప్రధాని మోదీపాలన, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు తీసుకెళ్లాలని సూచించారు. భాగ్యనగర్ జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు అనుముల భరత్‌కుమార్ యువత ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం గళం విప్పుతూ జిల్లాలో బీజేవైఎంను మరింతగా బలోపేతం చేసే దిశగా ముందుకు సాగుతామన్నారు.ఈ కార్యక్రమంలో నిరంజన్ యాదవ్, లడ్డూయాదవ్, దేవేందర్, గజానంద్, అనిల్, భార్గవ్‌చారి,ప్రశాంత్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పట్నం అవినాశ్‌రెడ్డి

షాబాద్: రాష్ట్ర అభివృద్ధి బీఆర్‌ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పట్నం అవినాశ్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో బొబ్బిలిగామ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్‌ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బొబ్బిలిగామ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బేగరి విజయలక్ష్మి, బేగరి అనిల్, ఆవుల అంజయ్య, బైండ్ల కృష్ణ, వినయ్‌కుమార్‌రెడ్డి, బేగరి పెద్ద అనిల్, జోగు ప్రవీణ్‌తో పాటు పలువురు అవినాశ్‌రెడ్డి సమక్షంలో గులాబీ గూటికి చేరారు. ఈ సందర్భంగా ఆయన వారందరికీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. ఎన్నికలు ఏవైనా తెలంగాణలో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలలో అన్ని స్థానాల్లో బీఆర్‌ఎస్ కైవసం చేసుకుంటుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలు ఇచ్చి మోసం చేసి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. 70 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు ఏ ఒక్క మంచి చేయలేదన్నారు. గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మాజీ సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేశారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను ఓటు అడిగే హక్కు బీఆర్‌ఎస్ పార్టీకి మాత్రమే ఉందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గూడూరు నర్సింగ్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నక్క శ్రీనివాస్‌గౌడ్, మాజీ జర్పంచ్‌లు సుధాకర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ నిరుపేదలకు వరం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్: ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్‌ఎఫ్) నిరుపేదలకు వరం లాంటిదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డుకు చెందిన కృష్ణకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.56వేల చెక్కు మంజూరు కాగా.. శనివారం పట్టణంలోని ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ఆయన చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారన్నారు. పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించేందుకు ప్రభుత్వం సీఎంఆర్‌ఎఫ్ నిధులను అందిస్తోందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్‌బాబర్, నాయకులు అగ్గనూరి బస్వం, తిరుపతిరెడ్డి, గోవర్ధన్‌గౌడ్, కృష్ణారెడ్డి, చంద్రశేఖర్, కృష్ణ, ఖాదీర్ తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్